పన్నెండు గంటలు కొట్టేటప్పటికిగాని కూరలు కొనడం ముగించడమయిందికాదు. మామూలుగా ఖాతాయిచ్చే కిరాణంకొట్టువద్దకెళ్ళి కావలసిన సామానులు వేయించుకొన్నాను. కూరలు కిరాణం సామానుతో ఓ గంప నిండింది. ఇంక కొనవలసినవి—బట్టలు ... ఆవిడకో జోడా చీరలు ... సుశికి ఓ పరికిణీ, దానిమీద వాణీ ... చిట్టిగాడికి ఓ షరాయి - లాల్చీ ... చంటివాడికి పట్టుజుబ్బా — తలమీదికి టోపీ ... నేను కావలిస్తే పంచ లాల్చీ కొనుక్కోవచ్చుట! ఇది మా ఆవిడ బట్టలుగురించి వ్రాసియిచ్చిన పద్దు.

బట్టలు కొట్టుమీద వుండగా సుశి వచ్చింది.

"నాన్నా నాకేమిటి తీశారు?"

"ఓ పరికిణీ—వాణీ"

"జాకెట్టు రాయడం మరచాను నాన్నా"

నేను సంశయిస్తూన్న సమయంలో నే జాకెట్ల బట్ట కొండంతకుప్ప ముందుపడేశాడు సెట్టి. ఇప్పుడు నేను వేసేది అంకెలయినా నెలాఖరున అసలు ఫాయిదాలతో కలిపి పుచ్చుకుంటాడు సెట్టి. గంప మనిషిని సుశికి అప్పచెప్పి-యింటికిపంపించాను. బట్టలు అయింతర్వాత మిగిలింది — దీపావళి సామాను. మొత్తంమీద గుత్తగా ఒక్కటే "అయిటమ్". అప్పటికే పైసా మూడువంతులుపైగా కరిగిపోయింది. వంట్లో సత్తువకూడ సగానికిపైగా తరిగింది. దీపావళి సామాను మునుపటిలా అమ్మకమేలేదు. ఉన్నవాళ్ళు అణాది—అర్థరూపాయి చెప్తున్నారు. అసలు దీపావళి సామానుకొని, కాల్చేందుకేకదూ. అంటే డబ్బునే ఆమాదిరిగా అగ్గికి ఆహుతిచేస్తున్నామన్న మాట. ఈ పాఠమే సరళకు బాగా నచ్చచెప్పాలని సామానులు కొనకుండానే యింటికిమళ్ళాను. ఇంటికి చేరుకునేసరికి సుశి 'చిటపట'లు అరగదీసి ఇంటినిండా వదులుతోంది. "అమ్మ యేదే?" "గదిలోవుందని తలెత్తకుండానే జవాబు. ఒళ్ళు మండి గదితలుపు గభాల్ను తన్నాను. చుట్టూవున్న తలుపులు బంధించి చీకట్లో చంటివాడికి కాకరపూవొత్తులు వెలిగించి చూపుతోంది సరళ!

"చాలా బావుంది!"

"ఏంటి?"

"ఎక్కడివీసామాన్లు"

"డబులిస్తే సుశి తెచ్చింది"

సమయంచూసి నేను బోధించవలసింది చెప్పనమొదలెట్టాను. "దేశంలో కాటకం యెంత తీవ్ర రూపం దాల్చిందో తెలుసా. అవతల బెంగాలు, యివతల రాయలుసీమ, ఒరిస్సా, ఉత్తర ఛిశాఖల్లో పూర్తిగా మృత్యుదేవత నాట్యం సలుపుతూంది. అటు యుద్ధంలో లక్షలాదిగా సైనికులు దేశంపక్షాన నిలిచి తిండిలేకపోయినా పరరాజ్యాలతో పోరుతున్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని మన బుజాలపై పెట్టుకోవలసిన సమయంవచ్చింది. దేశ నాయకులకు సంపూర్ణమయిన సహకారాన్ని అందచెయ్యాలి. ఇటువంటప్పుడు మనం కులాసాగా మతాబాలు కాల్చేందుకు సమయంకాదు. మతాబాలుకొని కాల్చడం అంటే—కేవలం డబ్బునే కాల్చడమన్నమాట. అలాగ డబ్బు కాల్చడంకన్న తెలివితక్కువపని ప్రపంచంలో మరొకటిలేదు—"

## దవ్వ డిప్పిన డబ్బు

"అంతటితో చాలించండి లెక్చరు. మీరు సిగరెట్లు కాల్చిపారేయటం లేదూ? రోజుకు యెన్ని కాలుస్తున్నారు? అది డబ్బుకాదూ? మీరు ఒక్క నెలకు తగలెట్టింది—పిల్లలందరూ ఏడాదికి ఒక్కమారు కాలక్షేపం చేస్తారు."

నా నోటికి తాళంపడింది. మాటాడేందుకు అవకాశంలేక నేను మతాబా కాలుస్తూంటే "అమ్మా చిట్టిరాలేదు" అని సుశి కేకవేసింది.

"అయ్యో! చిట్టిరాలేదండీ! చిట్టి ఏడీ? అంది నా మొహం చూస్తూనూ.

"నాకేం తెలుసును. నేను బాధ్యుణ్ణా యేమిటి వాణ్ణి పట్టివుంచటానికి"

"అలా అంటే యెలాగండి. మిమ్మల్ని బజారులో కలుసుకుంటానని సుశీతో చెప్పిపోయాడట"

"వెధవని చావనీ — నన్ను కలియనేలేదు వాడు"

"అలా వెళ్ళి చూడండి — ఏ వేళ్ళ వెధవ యెటుపోయాడో! పోనీండి మీరు వెళ్ళకపోతే నేనే వెళ్తాను" సరళ గుమ్మంవరకూ పరుగెత్తబోతే యెదురుగా చిట్టిగాడు తలుపుతోసుకునివచ్చాడు.

"ఎటుపోయావురా?"

"బజారుకి — మరంటే నాన్న యెక్కడా కనిపించలేదు"

రచన:— శ్రీ అయ్యపిళ్ల రామారావు

"నాతో చెప్పనక్కర్లేదూ? బజార్లో యెవరయినా తన్నినట్లయితే?"

"నన్నా ... చూడు... చూడు..." అని జోబులోంచి ఓ కేపులు పిస్తోలు పైకితీసి నా ళ్ళమ్మమీదకు గురిచూపాడు.

"ఎక్కడిదిరా పిస్తోలూ?"

"కొన్నాను — రూపాయన్నరయిచ్చి"

"డబ్బులెక్కడివీ?"

"మన దేవుడి పెట్టిలోవే!" దేవుడి పెట్టంటే మా ఆవిడ రిజర్వుబ్యాంకన్నమాట. అలా వాడు అన్నప్పుడు ఆ వెధవని చితగ్గొట్టాలనిపించింది నాకు.

సరళ వాణ్ణి పైకియెగరేసి యెత్తుకుని "వెంకి వెధవాయ్! నీకు డబ్బు దేవుడేయిచ్చాడురా!" అని ముద్దాడింది. నేపడ్డ శ్రమకు ఫలితం లేకపోగా కలిగిన పరాభవాన్ని తలచుకుని అలానే నిల్చుండిపోయాను.




# ఆపరేషన్

అపాయము, ఇతర జబ్బులతర్వాత మీ కేశములు తప్పక రాలిపోవును. తటాలున సంభవించిన అదురు భయము. నీరసింపజేయు దీర్ఘవ్యాధులు ప్రసవముకూడ తమవంతు కేశనష్టమును కలిగించియే తీరును. ఒక్కొక్కపుడు కేశముల పొడవు తగ్గిపోవుట పక్షెపడుటకూడ తటస్థించును.

ఇప్పుడు మీరు కేశవర్ధనితో కేశములు రాలుట ఆపుకొనగల్గనప్పుడు మీ తల చర్మమును కేశహీనమై విరూపముగా ఎందుకుంచెదరు? జుట్టు రాలిపోవుట హానికరమైనది. మీ జబ్బురోజులలో కురులను కాపాడుకొనుటకు కేశవర్ధని యుండగా మీరు పోగొట్టుకొననవసరములేదు. అమితముగా వెంట్రుకలు రాలినచోటగూడ కేశవర్ధిని నష్టమును తగ్గించును.

# కేశవర్ధని

కురులను అందముగా పెంచి బలపర్చును.

నేడే మీ కురులకు కేశవర్ధని వాడుడు.

కేశవర్ధని అ. 12. కేశవర్ధని పాంపూ అ. 12.

ప్యాకింగు, పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరకును లేక

## సౌత్ ఇండియా కెమికల్స్

ఆర్. ఎస్. పురం :: కోయంబత్తూరు.

ఏలూరు ఏజంట్లు ;- రావ్స్ మెడికల్ స్టోర్స్.